
**Act 1992 ammended in 2003) అమలులో ఉన్నది.)** తల్లిపాలు – అదనపు ఆహారం పై ఉన్న జాతీయ మార్గదర్శకాలను పటిష్టంగా అమలు పరచడానికి బడ్జెట్‌తో కూడిన ప్రణాళికా పద్ధతులు మరియు అమలుపరచడానికి సంబంధిత శాఖల సమన్వయంతో కూడిన సహకారం ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. (India Assessment 2008).

## తల్లిపాల సంస్కృతిని పెంపొందించవలసిన అవసరం.

అనాదిగా తల్లిపాల సంస్కృతి సాంప్రదాయంగా ఉన్న మన దేశంలో తల్లిపాల ప్రోత్సాహం అవసరమా అన్నది ప్రతిఒక్కరిలో కలిగే సందేహం. వాస్తవాలు గమనించినట్లయితే మనదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1.4 మిలియన్ల పిల్లలు ఒక సంవత్సరం వయస్సులోపే మరణిస్తున్నారు. ఇందులో 1 మిలియన్ మరణాలు పుట్టిన మొదటి నెలలోనే సంభవిస్తున్నాయి. పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు ఇప్పించినట్లయితే 22% నెలలోపు మరణాలు నివారించవచ్చు. మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇచ్చినట్లయితే ప్రాణాంతకమైన – నీళ్ళ విరేచనాలు, శ్వాసకోస వ్యాధులు, నవజాత శిశువులు గురియయ్యే అంటు వ్యాధుల నుండి పిల్లలు రక్షింప బడతారు. తల్లిపాల ఆవశ్యకత గురించి తల్లులకు కౌన్సిలింగ్ ప్రక్రియద్వారా అవగాన కల్పించి, సహకరించినట్లయితే తల్లిపాల సంస్కృతిని చక్కగా పెంపొందించవచ్చని శాస్త్రీయంగా విశదమవుతోంది.

NFHS-3 ప్రకారం మనదేశంలో ప్రతి సంవత్సరం 26-27 మిలియన్ పిల్లలు పుడుతున్నారు. ఇందులో 22% తక్కువ బరువుతో పుడుతున్నారు. పుట్టినప్పటి నుంచి పిల్లలకు అందించవలసిన ఆహారంపై శ్రద్ధ వహించడం చాలా అవసరం. ఎందుకంటే కుపోషణ (Malnutrition) మొదటి నెలల్లోనే ప్రారంభమై 18 నెలల వయస్సు వచ్చేసరికి తీవ్ర స్థాయికి చేరుకుంటున్నది. దీనివలన సుమారు 60 మిలియన్ల 5 సం॥లలోపు పిల్లలు పౌష్టిక ఆహారలోపానికి (Under nutrition) గురియై తక్కువ బరువుతో ఉంటున్నారు.

పిల్లల మానసిక వికాసానికి తల్లిపాలుతోడ్పడుతాయి. 70% మెదడు ఎదుగుదల మొదటి సంవత్సరంలో జరుగుతుంది. 2 సం॥లు అయ్యే సరికి 90% మెదడు ఎదుగుదల పూర్తి అవుతుంది. మెదడు పెరుగుదలకు తల్లిపాలు చాలా అవసరం. కావున బిడ్డ జీవితంలో మొదటి 2 సంవత్సరాలు చాలా కీలకం అని చెప్పవచ్చు. అంతేకాకుండా




చిత్రం 2 : మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వకుంటే కలిగే ప్రమాదాల సూచిక.

తల్లిపాలవలన ఊబకాయం, పెద్దయ్యాక వచ్చే అధిక రక్తపు పోటు, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక జబ్బుల నుంచి కూడా పిల్లలకు రక్షణ కల్గుతుందన్నది తెలిసిన విషయమే.

**కేవలం ఆసుపత్రులలో మాత్రమే ఈ 10 సూచనల తల్లిపాల ప్రోత్సాహం అందిస్తే సరిపోదు.**


ఆసుపత్రులలో తల్లిపాలు ప్రోత్సహించ డానికి WHO/UNICEF వారి 10 సూచనలతో కూడిన శిశు మైత్రి అసుపత్రుల పథకాన్ని మనదేశంలో 1993వ సం॥ ప్రవేశపెట్టడం జరిగినది. దీని వలన ఆసుపత్రులలో కొంత ప్రగతి సాధించినప్పటికీ, సమాజంలో తల్లిపాల సంస్కృతి పెంపొందించడానికి మరిన్ని సూచనలు అవసరమని గుర్తించడం జరిగినది.

10 సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక శిశు మైత్రి ఆసుపత్రుల పథకం (Baby Friendly Hospital Initiative-BFHI) 1993లో ప్రారంభించిన తరువాత, 1994-98 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా సుమారు 1372 ఆసుపత్రుల్లో ఈ పథకం అమలు కాబడినది. 13 రాష్ట్రాలలోని 600 ఆసుపత్రుల యందు నిర్వహించిన BFHI సర్వే ప్రకారం కొంత ప్రగతి కన్పించింది.

మొదటి గంటలో తల్లిపాలు ఇవ్వడం BFHI ఆసుపత్రులలో 54.5%గాను, ఇతర ఆసుపత్రులలో 36.5 శాతంగాను ఉన్నది. తల్లిపాలకన్నా ముందు వేరే ఇతర ఆహారము / పానీయం (Prelacteal Feeds) ఇచ్చేవారి సంఖ్య BFHI ఆసుపత్రులలో 34% నుండి 16%కు తగ్గినది. తల్లిపాలతో పాటు ఇతర ఆహారం (Supplementary Feeds) అందించేవారి సంఖ్య 17% నుండి 7%కు తగ్గినది.

కానీ మొదటి 6 నెలలు పూర్తి కాలం తల్లిపాలు మాత్రమే అందించే వారి సంఖ్యలో మాత్రం ఆశించిన మేర ప్రగతి లేదు. వాస్తవానికి మనదేశంలో ప్రస్తుతం ఈ పథకం ఆసుపత్రులలో అంతగా ఆచరణలో లేదనే చెప్పాలి. కావున ఈ పథకం అమలుపై దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

50% కన్నా ఎక్కువ ప్రసవాలు ఇళ్ళలోనే జరుగుచున్నాయి. కావున ఈ 10 సూత్రాల



తల్లిపాల ప్రోత్సాహం ఆసుపత్రులతోపాటు ఇంటిదగ్గర కూడా కొనసాగాలి. దీనికి కుటుంబ సభ్యులు, సమాజము, ఉద్యోగినులైతే యాజమాన్యం (ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు) నుంచి సహకారం ఉండాలి.

ఆసుపత్రులలో లాగానే సమాజంలో కూడా ఈ శిశు మైత్రీ బాటలో తల్లులకు ప్రోత్సాహక సహకారాలు అందించినట్లయితే మొదటి గంటలో తల్లిపాలు త్రాగించడం, మొదటి 6 నెలలు కేవలం తల్లిపాలు ఇవ్వడం, అటు పిమ్మట తల్లిపాలు కొనసాగిస్తూ అదనపు ఆహారం ప్రారంభించడం చక్కగా అమలవుతాయి. దీనికి ఆసుపత్రులు మరియు సమాజానికి మధ్య సమన్వయం అవసరం.


## క్షేత్ర స్థాయిలో ఇది సాధ్యమా?

2008-09 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, లలిత్‌పూర్ జిల్లాలో - బి.ఆర్.డి. వైద్య కళాశాల (గోరక్‌పూర్) చిన్నపిల్లల విభాగంవారు, యూనిసెఫ్ మరియు స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో కలసి పుట్టినప్పటి నుంచి పిల్లలకు అందించవలసిన ఆహారము మరియు అందించే పద్ధతులపై సమాజంలో చైతన్యం తీసుకువచ్చి తల్లులకు సహకరించే ప్రయత్నం చేశారు.

జిల్లాలోని 6 బ్లాకులలో 50 మందిని గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి శిక్షకులు/కౌన్సిలర్స్‌గా తయారు చేశారు. వీరి ద్వారా సుమారు 2200 మంది గ్రామ స్థాయి కార్యకర్తలకు (Asha, AWW, TBA, Village Women) శిక్షణ ఇప్పించి జిల్లావ్యాప్తంగా వీరితో తల్లులకు, కుటుంబ సభ్యులకు సహకారం అందించడం జరిగినది. మంచి ఫలితాలు కనబడ్డాయి. మొదటి గంటలో తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య 39 నుంచి 57.9%కు పెరిగినది. 6 నెలలు కేవలం తల్లిపాలు ఇచ్చేవారి సంఖ్య 6.8 నుంచి 24.9% నకు పెరిగినది. 6 నెలల మీదట తల్లిపాలు ఇస్తూ అదనపు ఆహారం ప్రారంభించేవారి సంఖ్య 4.6 నుంచి



35.8%నకు పెరిగినది. మొదటి నెలలో సంభవించే నవజాత శిశు మరణాలు 25-30% తగ్గినవి.




**చిత్రం 3 : లలిత్ పూర్ జిల్లాలో గమనించిన అంశాలు.**

మరో ప్రాంతంలో కూడా ఇదే పద్ధతిని అవలంభించుటద్వారా మొదటి గంటలో తల్లిపాలు త్రాగించేవారి సంఖ్య 24% నుంచి 50% వరకు, 3 నెలల బాలింతలను పరిశీలించినప్పుడు తల్లిపాలుమాత్రమే ఇచ్చేవారి సంఖ్య 48% నుంచి 79% వరకు పెరిగినవని కనుగొన్నారు.

లలితపూర్ పద్ధతిలో దేశవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో తల్లులకు సహకారం అందించి నట్లయితే ఘననీయమైన ప్రగతిని సాధించవచ్చు.

## మనం ఏమి చేయాలి?

10 సూత్రాల తల్లిపాల ప్రోత్సాహక ప్రణాళిక

1. ప్రతి ఆసుపత్రిలోను మరియు ప్రతి పురిటి ఇంటిలోను ఆచరణకు కృషిచేయాలి.
2. మీడియా సహకారముతో సమాజంలో చైతన్యం తీసుకురావాలి.
3. సంబంధిత ప్రభుత్వ శాఖలలో అవగాన కల్పించి, వాటి మధ్య ఈ ప్రణాళిక అమలుకు సమన్వయం తీసుకురావాలి.
4. రాజకీయ నాయకులకు వివరించి, వారిద్వారా ప్రభుత్వ సహకారానికి కృషిచేయాలి.
5. పాలపొడరు, శిశు ఆహారము, పాలసీసాల పరిశ్రమలవారి వ్యాపార పద్ధతులను సమీక్షిస్తూ **IMS Act** సక్రమంగా అమలు కావడానికి కృషి చేయాలి.
6. కుటుంబ సభ్యులను చైతన్యపరచి మొదటి గంటలో తల్లిపాలు ఇవ్వడం, 6 నెలలవరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, అటుపిమ్మట అదనపు ఆహారం ప్రారంభించి తల్లిపాలు కొనసాగించడం మొదలగు విషయాలపై అవగాహన తీసుకురావాలి.
7. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల యాజమాన్యంతో చర్చించి ఉద్యోగం చేయుచున్న తల్లులకు సహకారం అందేటట్లు చూడాలి.



IBFAN ASIA
BPNI
WABA

Breastfeeding Promotion Network of India (BPNI)
Regional Coordinating Office for IBFAN Asia,
Regional Focal Point forWABA
Address: BP-33, Pitampura,Delhi 110 034. Tel: +91-11-27343608, 42683059.
Tel/Fax: Email: Website:+91-11-27343606. bpni@bpni.org. www.bpni.org

BPNI's WBW Action Folder : 2010 Telugu Version

Prepared by :
Dr. K. Kesavulu, CCC Member-BPNI
Civil Surgeon Paediatrician,
Govt. Dist. Hospital, Hindupur - 515 201 A.P.
Email : doctorkesavulu@rediffmail.com

Resource : BPNI WBW Action Folder : 2010

Telugu Version Designed By : S. Sudarsana Babu, Balaji Offset Printers, Hindupur.